**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 01 నవంబరు, 2022.

**ప్లాస్టిక్ ఫ్లెక్సీ నిషేధం వాయిదాను స్వాగతిస్తున్నాం.**

**ఉత్పత్తిదారులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధాన్ని జనవరి 26 వరకు వాయిదా వేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ స్వాగతిస్తున్నది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఉత్పత్తిదారులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారంకోసం కృషి చేయాలని కోరుతున్నది.

ఈ సందర్భంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీల స్థానంలో క్లాత్ బ్యానర్లు వాడడం ఖర్చుతో కూడుకున్న పని. క్లాత్ బ్యానర్స్ ప్రింట్ వేసుకోవడానికి వీలుగా మిషనరీని అప్‌డేట్ చేసుకోవాలంటే ఇతర దేశాల నుండి మిషనరీ, టెక్నీషియన్స్ రావాలి. ఈ ఏర్పాట్లు చేసుకోవడానికి, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవడానికి, తగిన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడానికి ఉత్పత్తిదారులు తగినంత గడువు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ గడువును ఒక సంవత్సరం పాటైనా పొడిగించాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

ఈ రంగంపై ఆధారపడ్డ చిన్న తరహా ఉత్పత్తి దారులు, కార్మికులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరపాలని, సముచితమైన పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నది.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి